డ్రెయినేజీ అస్తవ్యస్తం

- పెరిగిన చెట్లు, కాల్వలో నిలిచిన మురుగునీరు
- వెదజల్లుతున్న దుర్వాసన, ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



డ్రెయినేజీలో పెరిగిన చెట్లు

కాజీపేట రూరల్ : కాజీపేట పట్టణంలోని బాపూజీనగర్ రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్ వెనకాలలోని రోడ్డు మార్గంలో రెండు వైపులా డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయి. బాపూజీనగర్ ఎగువ ప్రాంతాల నుంచి డ్రెయినేజీ మురుగునీరు ఈ డ్రెయినేజీ గుండా రైల్వే ఏరియా ద్వారా బోడగుట్టలోని చెరువులో కలుస్తుంది. డ్రెయినేజీల్లో పొడుగునా చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి కనిపించకుండా పోయింది. దీంతో పాటు చెత్తాచెదారం నిండిపోయి దర్శనమిస్తుంది. మురుగునీరు నిలిచి సమీపంలోని ఇళ్ల ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. రైల్వేస్టేషన్ నుంచి ఎలక్ట్రిక్ లోకోషెడ్ రోడ్ ద్వారా కడిపికొండ బ్రిడ్జి నుంచి రైల్వే ఏరియా మార్గం నుంచి బాపూజీనగర్‌కు వెళ్లే ప్రజలు ఈ డ్రెయినేజీల నుంచి వెదజల్లే దుర్వాసన భరించలేకపోతున్నట్లు వాపోతున్నారు. డ్రెయినేజీల్లో చెట్లు, ముళ్లపొదలు పెరిగి, చెత్త చెదారం చేరి ఉండటంతో దోమలు, విష పురుగులు జనవాసాల మధ్యకు వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రేటర్ మున్సిపల్ అధికారులు,పాలకులు పట్టించుకొని డ్రెయినేజీలో పెరిగిన చెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవాలి



డ్రెయినేజీల్లో పెరిగిన చెట్లను తొలగించాలి. చెత్త, చెదారంతో నీరు నిలవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. రాత్రివేళలో కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

– బి.దేవయ్య, స్థానికుడు

గంజాయి విక్రయిస్తున్న యువకుల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి



నిందితుల అరెస్టు చూపి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

వరంగల్ క్రైం : గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగోలు చేసి సేవించిన మైనర్ బాలుడితో సహా మరో ఆరుగురుని మంగళవారం హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి సుమారు 180 గ్రాముల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ, కోటగిరి రోహిత్‌లు సులభంగా డబ్బు సంపాదించాలనుకుని బైక్‌పై ఒడిశా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్లి అక్కడ నాగరాజు వద్ద అరకిలో గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన గంజాయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకోగా మిగతాది మణికంఠ తీసుకొని విక్రయించేందుకు సోమవారం హనుమకొండకు బయలుదేరారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు మణికంఠను హనుమకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి నిందితుడిని పోలీసులు స్టేషన్‌కు తరలించి విచారించారు. నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి, ఓదెల అరుణ్‌లను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిశా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లికి చెందిన తాళ్లపల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ సీఐ సతీష్, ఎస్సై పరుశురాములు, అడ్మిన్ అశోక్‌కుమార్, కానిస్టేబుల్ అనిల్, సతీష్, కిరణ్‌లను ఏసీపీ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి



వీసీ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు

కేయూ క్యాంపస్ : తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న 1270 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీలోని కాంట్రాక్టు అధ్యాపకులు మంగళవారం పరిపాలనా భవనం వద్ద ధర్నా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం పిలుపు మేరకు అధ్యాపకులు తరగతులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర బాధ్యులు డాక్టర్ కరుణాకర్‌రావు, శ్రీధర్ కుమార్‌లోథ్ మాట్లాడుతూ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేశాకే మిగతా పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈనెల4న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 21ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అనంతరం పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు రాజేష్, కనకయ్య, సతీష్, వీణ, ఆశీ ర్వాదం, అంజన్‌రావు, కృష్ణ, ఆర్‌డీ.ప్రసాద్, మధుకర్‌రావు, సత్యజాల, భిక్షపతి, లక్ష్మారెడ్డి, సునీత పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

- టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్



ఫాతిమా ఇంట్లో భోజనం చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రవీణ్

ఖిలా వరంగల్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అన్నారు. మంగళవారం 35 డివిజన్ శివనగర్‌కు చెందిన ఫాతిమా ఇంటికి స్థానిక కార్పొరేటర్‌తో పాటు కాంగ్రెస్ నేతలను భోజనానికి ఆహ్వానించి సన్న బియ్యంతో భోజనం పెట్టింది. అనంతరం నిరుపేద కుటుంబానికి కార్పొరేటర్ వస్త్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనాలుగేళ్ల పాటు ప్రతీ నెలా సన్నబియ్యం పంపిణీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రేణుకుంట్ల శివకుమార్, శ్రీరామ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై కార్మికుల హర్షం



మేయర్ సుధారాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్మికులు

వరంగల్ అర్బన్ : వేతనాల పెంపు కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న బల్దియా ఎలక్ట్రికల్ ఔట్ సోర్సింగ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్కో కార్మికుడికి గతంలో వేతనంతో ప్రస్తుతం రూ.3900 వేతనం పెరగడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు విడుదల చేయాలి



విద్యారణ్యపురి : బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు, ఈ విద్యాసంవత్సరం నోటిఫికేషన్ కూడా విడుదల చేయాలని స్వేరోస్ నాయకులు ఒంటేరు చక్రి, శనిగరపు రాజేంద్రప్రసాద్ మంగళవారం హనుమకొండలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా అణగారిన పేదవర్గాల ఎస్సీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు కల్పించారన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని స్వేరోస్ నాయకులు తెలిపారు.

ఈదుమిలాద్

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో మంగళవారం సాయంత్రం ముస్లింలకు ఈదుమిలాద్‌ను పరిపాలనా భవనంలోని సెనేట్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈదుమిలాద్ సంతోషంగా నిర్వహించుకునే వేడుకగా అభివర్ణించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 9న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. టీచర్స్ కాలనీ, బ్యాంక్ కాలనీ, చైతన్యపురి కాలనీ, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, ప్రకాష్‌రెడ్డిపేట, పోస్టల్ కాలనీ, పోలీసు కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, విద్యుత్ నగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గోకుల్‌నగర్, అంబేడ్కర్ భవన్, అశోక కాలనీ, వికాస్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, గోపాల్‌పూర్ కల్లు మండువ కూడలి, ఎఫ్‌సీఐ కాలనీ, శివసాయి కాలనీ, విద్యాధరి స్కూల్, వెంకటేశ్వర కాలనీ, అరుణోదయ కాలనీ, బృందావన్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

ఉద్యోగులకు ప్రైవేట్‌గా ఐటీఐ చేసే అవకాశం

కాజీపేట : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్న కార్మికుల కోసం ప్రైవేట్‌గా ఐటీఐ చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పరిధిలోని పరిశ్రమల్లో మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసిన అభ్యర్థులు వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవడం కోసం తగిన శిక్షణ ఇప్పించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వరంగల్ ఆర్‌డీడీ కార్యాలయంలో ఈ నెల 12 లోపు తగిన ఆధారాలతో డ్రాయింగ్ అధికారితో సర్టిఫైడ్ చేయించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో ఉద్యోగ ఐడీ, ఆధార్‌కార్డు తీసుకుని రావాలని, రైల్వేతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో పనిచేసే వారికి ఈ శిక్షణ ప్రమోషన్లు పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

పాఠశాలలో స్పోర్ట్స్ డే



మడికొండ : మడికొండలోని మండల ప్రాథమిక పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం బీరం సంధ్యారాణి, ముఖ్య అతిథిగా ఎంఈఓ బండారు మనోజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవకు తోడుగా తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పాఠశాల నుంచే తల్లిదండ్రులు ఇంటి వద్ద విద్యార్థులను చదివిస్తూ ఉంటే మండల స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి ఎన్నో బహుమతులు గెలుచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోమల్‌రెడ్డి, రమేష్‌బాబు, వేణుగోపాల్, శ్రీలత, రాజేశ్వరీ, అరుణ, హైమవతి, కమల, సరిత, తదితరులు పాల్గొన్నారు.

రెండు తలల పాము ప్రత్యక్షం

- ఫారెస్ట్ అధికారులకు అప్పగింత



ఖిలా వరంగల్ : వరంగల్ కరీమాబాద్ నానామియా తోటలో ఓ ఇంట్లో రెండు తలల పాము ప్రత్యక్షమైంది. ఇది చూసిన ఇంటి యజమాని మంగళవారం మధ్యాహ్నం మిల్స్‌కాలనీ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ విషయాన్ని పోలీసులు ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగా వారు కరీమాబాద్‌కు చేరుకొని రెండు తలల పామును స్వాధీనపర్చుకున్నట్లు తెలిసింది.

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న బీజేపీ



జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా : పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోదీ మార్క్ పాలన సాగిస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జై బాపు, జై భీమ్, జైసంవిధాన్ నినాదంతో మంగళవారం 7, 9, 10 డివిజన్లలో చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతి థిగా హాజరయ్యారు. రాగన్నదర్వాజ వద్ద ప్రజ లను ఉద్దేశించి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ ఎంతకైనా తెగిస్తుందన్నారు. అంబేడ్కర్ వారసత్వం, విలువలను కాపాడేందుకు, గ్రామాలు, పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో కాంగ్రెస్ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, శారద, మాజీ కార్పొరేటర్లు నసీంజహాన్, శేఖర్ నాయకులు కుమార్, రాకేష్, కార్తీక్, మహ్మద్ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.


గోశాల నిర్మాణ పనులను అడ్డుకున్న అధికారులు



మున్సిపల్ అధికారులతో గోశాల నిర్వాహకుల వాగ్వాదం

కాజీపేట: గ్రేటర్‌లోని 63వ డివిజన్ బాపూజీనగర్ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ ఆవరణలో గోశాల నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులు మంగళవారం అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో పాటు కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల మార్కెట్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గోశాల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా గోశాలను నిర్మించడం సరికాదంటూ స్థానిక కార్పొరేటర్ల ఫిర్యాదు మేరకు ఏసీపీ రజిత, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలు తమ సిబ్బందితో ఆకస్మికంగా మార్కెట్‌లోకి వచ్చి పనులు వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. పనులు ఆపని పక్షంలో నిర్మాణాలను కూల్చివేస్తామంటూ సిబ్బంది ముందుకు రావడం, నిర్వాహకులు అడ్డుకోవడం చర్చనీయంశంగా మారింది. మార్కెట్ స్థలంలో గోశాల నిర్మించడం తగదని అధికారులు..ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆపేది లేదని మార్కెట్ కమిటీ సభ్యుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. కమిటీ సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో అధికారులు చేసేదేమిలేక వెనక్కి తిరిగిపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు నార్లగిరి రామలింగం, భిక్షపతి, ఏసు, కొమరమ్మ, కళమ్మ పాల్గొన్నారు.

ఆలయాల్లో హనుమాన్ మాలధారణ



హన్మకొండ అర్బన్ : అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాలధారులు

హన్మకొండ అర్బన్ : హనుమకొండ పద్మాక్షి రోడ్డులోని హనుమత్‌గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం 200 మంది భక్తులు హనుమాన్ మాల ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు మాల వేసి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయంలో నిత్యాన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని కమిటీ ప్రతినిధులు గందె కృష్ణ, కునుకుంట్ల రవికుమార్, దశరథ్ తెలిపారు.

కాజీపేట రూరల్ : స్థానిక రైల్వే దేవాలయ సముదాయంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పూజారి వ్యాకరణం వెంకటకోటేశ్వరరావుచే ఆంజనేయస్వామి మండల దీక్ష కార్యక్రమం ప్రారంభమైందని మంగళవారం ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు ఏఎస్ఆర్.ప్రసాదరావు, పి.పరశరాములు తెలిపారు. 70 మంది హనుమాన్ దీక్షపరులకు మాలధారణ జరిగిన అనంతరం హోమం చేశారని తెలిపారు. దీక్ష 42 రోజుల పాటు ఉంటుందని వారు తెలిపారు.

విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

- పింగిళి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని

విద్యారణ్యపురి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు మార్కెటింగ్ నైపుణ్యాలను పెంచుకోవాలని అప్పుడే ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని అన్నారు. మంగళవారం కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఆన్ ద జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను కూడా పెంపొందించుకోవావాలని సూచించారు. సమావేశంలో కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ సారంగపాణి, రిలయన్స్ తెలంగాణ హెచ్‌ఆర్ మేనేజర్ చల్లారావు, బాధ్యులు వడ్డె సురేందర్, ప్రశాంత్, నిరాజ్ అహ్మద్, కళాశాల బీబీఏ కోఆర్డినేటర్ సుమలత, డాక్టర్ రాజు, సమత, సురేష్, హేమలత, అకాడమిక్ కో ఆర్డినేటర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్, బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలి



డీఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్/వరంగల్ : బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఏకశిల పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఆర్వోకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొట్ల రాకేష్, నర్సింహారావు, అడ్డూరి రాజు, లింగన్న, కొంరయ్య సదానందం, సతీష్,అంకూస్, బుచ్చన్న, జవహర్‌లాల్, మల్లేష్, కట్టయ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాజీపేట అర్బన్ : హంటర్‌రోడ్డులోని లోటస్ రెసిడెన్సీలో మంగళవారం వరంగల్ జిల్లా నెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1973–74 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ తోట రవీందర్ ఆధ్వర్యంలో అపూర్వ సమ్మేళనానికి శ్రీకారం చుట్టాడు. 51 ఏళ్ల తర్వాత కలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైల్వే సంఘ్ లోకోరన్నింగ్ బ్రాంచ్ కమిటీ ఎన్నిక

కాజీపేట రూరల్ : స్థానిక రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ లోకోరన్నింగ్ బ్రాంచ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ బ్రాంచ్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల సంఘ్ రన్నింగ్ బ్రాంచి సెక్రటరీ, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీగా పని చేసిన చింత మురళి పదవీ విరమణ కావడంతో డాక్టర్ మద్రి రాఘవయ్య ఆ స్థానాన్ని భర్తీ చేస్తూ రైల్వే అధికారులకు కో ఆప్షన్ లెటర్ పంపడంతో అధికారులు నూతన కమిటీ ఎన్నిక పత్రాన్ని విడుదల చేశారని తెలిపారు. రెల్వే ఎంప్లాయిస్ సంఘ్ లో కోరన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీగా కె.రవి, చైర్మన్‌గా పాక రాజీకుమార్, వర్కింగ్ చైర్మన్‌గా సుధాకర్, ట్రెజరర్‌గా జి.లక్ష్మీనారాయణను నియమించారు.

ఎట్టకేలకు బోరు ఏర్పాటు



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ కామన్ మెస్‌వద్ద విద్యార్థులు ఎంతో కాలం నుంచి నీటి కొరతత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ బోరు కూడా లేదు. ఫార్మసీ కాలేజీ నుంచి నీటిని వినియోగించుకుంటున్నారు. నీటి సమస్య వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో మంగళవారం కామన్ మెస్ వద్ద బోరును వేయించారు. దీంతో విద్యార్థులకు నీటి ఇబ్బందులు తీరుతాయని రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, అభివృద్ధి అధికారి వాసుదేవరెడ్డి, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్ తెలిపారు.

'స్వయంకృషి'లో అన్నదానం



హన్మకొండ చౌరస్తా : సినీ హీరో అల్లు అర్జున్ జన్మదినం సందర్భంగా మంగళవారం పెద్దమ్మగడ్డలోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జనగాని శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఫ్యాన్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అచ్చుకట్ల రమేష్, అభిమానులు శివ, మోహన్‌కృష్ణ, జయకృష్ణ, గని, అరవింద్, యశ్వంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



మడికొండ : కాజీపేట మండం రాంపూర్‌లోని ప్రాథమిక విద్యార్థులకు ఫ్రెండ్స్ బీయింగ్ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ మడికొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మహేందర్, శిరీష, భాగ్యలక్ష్మి, పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేయూ క్యాంపస్ : హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 17న నిర్వహించనున్నారు. మంగళవారం దీనికి సంబంధించిన పోస్టర్లను కేయూ వీసీ ఆచార్య కె ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా పీజీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మధుశ్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు. 2012–13 సంవత్సరంలో ఏర్పాటు అయిన పీజీ కళాశాల పూర్వవిద్యార్థినులు సమ్మేళనానికి సుమారు 400 మంది హాజరుకానున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

పెరిగిన ధరలకు వ్యతిరేకంగా ఆందోళన



కాజీపేట : కేంద్ర ప్రభుత్వం అర్ధరాత్రి పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఎం కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య ఆధ్వర్యంలో రహదారిపై బై ఠాయించి కేంద్ర ప్ర భుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో మండల కమిటీ బాధ్యులు జంపాల రమేష్, సంటి రవి, సారంగపాణి, పాల్, పీటర్, ప్రశాంత్, పోషయ్య పాల్గొన్నారు.